



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 20 జులై 2025 పేజీలు 8


### మెడికల్ కోడింగ్ కంపెనీ ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ ఏర్పాటు

# విజయవాడకు గర్వకారణం

**ఏపీలో ప్రతి నగరం డిజిటల్ గ్రోత్ ఇంజన్లుగా ఎదగాలని కోరుకుంటున్నాం.**

**చంద్రబాబు బ్రాండ్ వల్లే ఆంధ్రప్రదేశ్ కు కంపెనీలు వస్తున్నాయి.**

**గన్నవరం మేధా హైటెక్ సిటీలో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్**

**ఏడాదిలోగా మరో వెయ్యి ఉద్యోగాలను కల్పించనున్న ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్**



**గన్నవరం, జూలై 19, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో ప్రతి నగరం డిజిటల్ గ్రోత్ ఇంజన్లుగా ఎదగాలని కోరుకుంటున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వైద్య సాంకేతికత, సేవల రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ సంస్థ విజయవాడ గన్నవరం సమీపం కేసరపల్లిలోని మేధా హైటెక్ సిటీ భవనంలో నూతనంగా ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు మేధ టవర్స్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. ప్రాంగణంలో మొక్కను నాటారు. ఆరోగ్య సంరక్షణలో అమెరికాలోనే అతిపెద్ద వ్యవస్థను ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ కలిగి ఉంది. మిగతా 2లో...

# విజయవాడ ప్రజారోగ్యం సిబ్బందిని అభినందించిన సీఎం




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి 3వ, శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరములో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ లో 2024 స్వచ్ సర్వేక్షన్ లో అవార్డులు గెలుపొందిన నగరాలకు, అందులో ఒకటైన విజయవాడకు ముఖ్యమంత్రి అవార్డు ఇచ్చి ప్రజారోగ్యం సిబ్బందిని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో తిరుపతిలో శానిటరీ సూపర్వైజర్ డి. సోమరాజు, సానిటరీ మేస్త్రి జే రమేష్, పీహెచ్ వర్కర్ ఆయన వై.చాణిక్యకు పురస్కారం అందించి అభినందించారు.



# విపత్తుల వేళ ప్రాణాలు నిలిపే భీష్మ్

- సంక్షోభ సమయాన సకాలంలో వైద్య సేవల్లో ఇదో గేమ్ ఛేంజర్
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 19, మేజర్ న్యూస్ :** విపత్తుల సమయంలో తక్షణం వైద్య సేవలు అందించి మనుషుల ప్రాణాలను కాపాడే విషయంలో భారత్ హెల్త్ ఇనీషియేటివ్ ఫర్ సహయోగ్, హిత అండ్ మైత్రి (భీష్మ్) గేమ్ ఛేంజర్ అని, సంక్షోభ సమయంలో ఆపదలో ఉన్నవారికి ఈ పోర్టబుల్ హాస్పిటల్ ప్రాణాలు నిలపడంలో కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. భూకంపాలు, వరదలు, తుపాన్లు వంటి విపత్తుల సమయంలో యుద్ధప్రాతిపదికన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం భీష్మ్ ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా మంగళగిరి ఎయిమ్స్‌కు మూడు భీష్మ్ క్యూబ్స్ రాగా.. మిగతా 2లో...

# నిత్యం ప్రజలతోనే...

## కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు

**ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం - అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారం**

**3వ డివిజన్ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్**



**విజయవాడ బ్యూరో, జులై 19, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్‌లోని గుణదల పాత పంచాయితీ కార్యాలయం ఏరియాలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం జరిగింది. విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల అమలు తీరు గురించి తెలుసుకోడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో ఏమైనా చిన్నపాటి పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని మరింతగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నదే తమ కూటమి ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాటాలు చేశామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిత్యం కూటమి నాయకులు ప్రజలతోనే ఉంటున్నారని చెప్పారు. ఈ నెల 21వ తేది నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ముఖ్యమంత్రి నారా మిగతా 2లో...

# మెడికల్ కోడింగ్ కంపెనీ ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ ఏర్పాటు విజయవాడకు గర్వకారణం.

(మొదటిపేజీ తరువాయి)


రెవెన్యూ, డేటా అనలటిక్స్, ఏఐ ఆధారిత క్లినికల్ డాక్యుమెంటేషన్ సొల్యూషన్స్ లో ఈ కంపెనీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. మెడికల్ కోడింగ్, బిల్లింగ్, ఆడిటింగ్, క్లినికల్ డాక్యుమెంటేషన్, హెచ్ సీసీ కోడింగ్, సాఫ్ట్ వేర్ ఆధారిత పరిష్కారాలలో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ సంస్థకు నైపుణ్యం ఉంది. 2008 ఏడాదిలో కార్తీక్ పొల్సాని ఈ సంస్థను స్థాపించారు. స్నేహ పొల్సాని నేతృత్వం లో మరింత వేగంగా కంపెనీ తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 3వేలకు పైగా నిపుణులను ఈ సంస్థ నియమించింది. మనదేశంలోని హైదరాబాద్, కరీంనగర్, లక్నో, ముంబై నగరాల్లో కంపెనీ తన కార్యకలాపాలను విస్తరించింది. విజయవాడలోని మేధ ఐటీ పార్క్ లో 25వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు. స్థాపించిన రెండు నెలల్లోనే 300కు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టారు. వచ్చే ఏడాదిలోగా మరో వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు.

**ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ ఏర్పాటు విజయవాడకు గర్వకారణం.**

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఈ రోజు విజయవాడలో మెడికల్ కోడింగ్ కంపెనీ ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించడాన్ని ఎంతో గౌరవంగా భావిస్తున్నా. విజయవాడ నగరానికి ఇది ఎంతో గర్వకారణం కానుంది. అంతర్జాతీయ ఐటీ రంగంలో ఏపీ ఎదుగుతున్న తీరుకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది. ముందుగా సంస్థ స్థాపకులు కార్తిక్ పోల్సాని, స్నేహ పోల్సాని కి హృదయపూర్వక అభినం దనలు. అందరూ మెగా నగరాలపై దృష్టిసారించగా.. మీరు చిన్న నగరాలపై నమ్మకం ఉంచారు. కొద్దిమందితో ప్రారంభమైన ఈ సంస్థ, ప్రస్తుతం 3500 మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. కరీంనగర్‌ను ఒక రిస్క్‌గా కాకుండా అవకాశంగా చూసి విజయవంతమయ్యారు. ఇప్పుడు అదే దృఢసంకల్పంతో విజయవాడకు వచ్చారు. ఇది కేవలం కంపెనీ ప్రారంభం మాత్రమే కాదు.. ఎంతోమంది కలల ప్రారంభం. డిజిటల్ సాధికారతకు నాంది.

**ఏపీలో ప్రతి నగరం డిజిటల్ గ్రోత్ ఇంజన్లుగా ఎదగాలని కోరుకుంటున్నాం.**

ప్రారంభ దశలోనే ఎక్లాట్ సంస్థ 300 ఉద్యోగాలు కల్పించడం సంతోషంగా ఉంది. ఏడాదిలో వెయ్యి ఉద్యోగాలకు విస్తరించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. విశాఖపట్నంను ప్రపంచ స్థాయి ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. తిరుపతి,



కాకినాడ, అనంతపురం, రాజమహేంద్రవరం, కర్నూలు, నెల్లూరు వంటి నగరాలు కూడా డిజిటల్ వృద్ధికి హబ్‌లుగా మారాలి. ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపూర్ కు కియాను తీసుకువచ్చాం. రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలు కర్నూలు, అనంతపురానికి తీసుకువస్తున్నాం. కడప, చిత్తూరుకు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు వచ్చాయి. నెల్లూరుకు ఎల్జీతో డైకిన్ కంపెనీ రానుంది. క్వాంటమ్ కంప్యూటింగ్ కు అమరావతి కేంద్రం కానుంది. ఆసియాలోనే మొదటి 156 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటుకానుంది. మనకు దార్శనిక నాయకుడు చంద్రబాబు ఉండటం వరం. 20 ఏళ్ల ముందే ఆయన ఆలోచి స్తారు. ఉత్తరాంధ్రలో ఫార్మా, గోదావరి జిల్లాల్లో ఆక్వాను అభివృద్ధి చేస్తాం. ఉత్తరాంధ్రకు ఇండియాలోనే అతిపెద్ద స్టీల్ కంపెనీ ఆర్సెల్లర్ మిట్టల్ రానుంది.

**చంద్రబాబు బ్రాండ్ వల్లే ఆంధ్రప్రదేశ్ కు కంపెనీలు వస్తున్నాయి**

ఏపీలో భవిష్యత్‌లో విస్తృత అవకాశాలు రానున్నాయి. చాలామంది అడుగుతా రు.. కర్ణాటకకు బెంగళూరు ఉంది, తెలంగాణకు హైదరాబాద్, తమిళనాడుకు చెన్నై, ఆంధ్రప్రదేశ్‌కు ఏముందని అడుగుతారు. నా సమాధానం ఒకటే.. మాకు చంద్రబాబు బ్రాండ్ ఉందని చెబుతాను. నేడు ఏపీకి అనేక కంపెనీలు వస్తున్నాయంటే చంద్రబాబు బ్రాండే కారణం. జీడి నెల్లూరులో నేను యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు బడ్డీకొట్టు నడుపుకునే ఓ మహిళను కలిశాను. ఆమె భర్త మద్యానికి బానిసై చనిపోయాడు. తన ఇద్దరు పిల్లలను కష్టపడి చదివిస్తున్నారు. ప్రభుత్వం ఏం చేయాలని ఆమెను అడిగితే చదువు కున్న పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని అడిగారు. ఆ ప్రభావంతోనే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటికే 10 లక్షల ఉద్యోగాల కల్పనకు ఎంవోయూలు కుదుర్చుకోవడం జరిగింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే ఇదంతా సాధ్యమవుతోంది. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తోంది.

**విజయం కోసం నిరంతరం శ్రమించాలి.**

విజయానికి దగ్గరి దారులు లేవు. అందుకు యువత నిరంతరం శ్రమించాలి. నేను నా జీవితంలో కష్టమైన మార్గాన్ని ఎంచుకున్నా. 2019లో టీడీపీ ఎప్పుడూ గెలవని మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీచేసి 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. మొదటి రోజు ఎంతో బాధపడ్డాను. తర్వాత ఐదేళ్ల పాటు శ్రమించి ప్రజల మనసు గెలుచుకున్నా. 2024 ఎన్నికల్లో ఏపీలోనే మూడో అత్యధిక మెజార్టీతో విజయం సాధించాను. జీవింతంలో అనేక ఇబ్బందులు, కష్టాలు ఉంటాయి. వాటన్నింటినీ అధిగమించాలి.

**మహిళలను కించపరిచే మాటలు మానుకోవాలి**

మహిళలను కించపరిచే విధంగా చాలా మంది మాట్లాడతారు. ఆ పదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. మన ఇంటి నుంచే మార్పు మొదలుకావాలి. గాజులు తొడుక్కున్నావా, చీర కట్టుకున్నావా, ఆడపిల్లలాగా ఏడవద్దు, అమ్మాయిలాగా ప్రవర్తించవద్దు అనే మాటలు ఎప్పుడు విన్నా నాకు బాధ కలుగుతుంది. దీనికి ఫుల్ స్టాప్ పెట్టాల్సిన బాధ్యత ఇక్కడున్న మహిళలందరిపైనా ఉంది. ఇంట్లో ఎవరైనా ఈ పదాలు వాడితే వద్దని గట్టిగా చెప్పాలి. ఈ రోజు నేను ఈ స్థాయి లో ఉన్నానంటే దానికి కారణం మా అమ్మ. హెరిటేజ్ కంపెనీని మహిళలైన మా అమ్మగారు, బ్రాహ్మణి సమర్థంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరిలో ఆ శక్తి ఉంది. ఈ రోజు నా క్రెడిట్ బిల్లు బ్రాహ్మణి చెల్లిస్తున్నారు. కార్తీక్ పొల్సాని, స్నేహ పొల్సాని కి అభినందనలు. ఎక్కడున్నా తెలుగు ఆంత్రపెన్యూర్స్ ను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ సంస్థ వ్యవస్థాపకులు, సీఈవో కార్తీక్ పొల్సాని, సీవోవో స్నేహ పొల్సాని, ఇండియా వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గుర్రం, మోహిత్ శ్రీవాస్తవ, విజయవాడ బ్రాంచ్ డీజీఎం సురేష్ రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

---

## విపత్తుల వేళ ప్రాణాలు నిలిపే భీష్మ్..

(మొదటిపేజీ తరువాయి)

వీటికి సంబంధించి శనివారం జరిగిన ప్రదర్శన, వర్క్‌షాప్‌నకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తుల సమయంలో ఉపయోగించుకునేందుకు వీలుగా దేశ వ్యాప్తంగా గుర్తించిన వైద్య సంస్థల్లోనూ, ఎయిమ్స్‌ల్లోనూ భీష్మ్ క్యూబ్‌లను అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. విపత్తుల సమయంలో అవసరమున్న చోటుకు చాలా తేలిగ్గా ఈ క్యూబ్‌ను తరలించి, వైద్య సేవలు అందించవచ్చని.. గోల్డెన్ హావర్‌లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు భీష్మ్ క్యూబ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ క్యూబ్‌లో ఆధునిక టెంట్లు, మినీ ఆపరేషన్ థియేటర్, మందులు, సర్జికల్ టూల్స్, అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎక్విప్‌మెంట్ వంటివి ఉంటాయన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, రియల్ టైమ్ మానిటరింగ్ మిళితంగా ఈ భీష్మ్ వ్యవస్థ పనిచేస్తుందని వివరించారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లకు ఈ వినూత్న భీష్మ్ వ్యవస్థ ప్రతీక అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

## నిత్యం ప్రజలతోనే కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు

(మొదటిపేజీ తరువాయి)



చంద్రబాబునాయుడు ఎంపీలకు దిశానిర్దేశం చేశారని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం తూర్పు నియోజకవర్గంలో ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతోందని చెప్పారు. పోలింగ్ బూత్‌ల వారిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి ఏడాది కాలంలో రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, చేసిన అభివృద్ధి గురించి కరపత్రాలను అందచేసి వివరిస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో తాము చాలా సంతోషంగా ఉన్నామని ప్రజలు తమకు చెబుతున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రచారం చేసిన సూపర్‌సిక్స్ పథకాలు అన్నీ దాదాపుగా అమలు చేశామని చెప్పారు. వచ్చే నెల 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవ కుమార్, 3వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తాడి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, జోనల్ ఇంచార్జ్ ఎం.ఎస్.ఎన్. రాజు, గన్నె నారాయణ ప్రసాద్, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, జాస్తి సాంబశివరావు, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, క్లస్టర్ ఇంచార్జ్ దొమకొండ రవి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టిడిపి నాయకులు యెర్నేని వేదవ్యాస్, కోడూరు ఆంజనేయ వాసు, ఫైజాన్, జి.మోహన్ రావు, పి.కృష్ణబాబు, జి.అజయ్ బాబు, జి.రాజశేఖర్, దశరథరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్యే మండలి చెప్పేవన్నీ అబద్ధాలే...



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి నిత్యం అబద్ధాలు చెప్పే ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దే పాచిపెంట నోరు అని వైఎస్ఆర్సిపి నేతలు తీవ్రంగా మండిపడ్డారు. నిత్యం ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రమాదాలకు కారణం అవుతున్న అవనిగడ్డ డంపింగ్ యార్డ్ ను వైఎస్ఆర్సిపి నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలకుర్తి రమేష్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ తొలగింపుకు మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మూడు ప్రాంతాలలో స్థలాలను చూస్తే ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ అనుచరులే అడ్డుకున్నారని చెప్పారు. 8 సంవత్సరాలు ఉండవలసిన కోడూరు రోడ్డు బుద్ధ ప్రసాద్ హయాంలో వేయగా ఎనిమిది రోజులకే పోయిన విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ప్రయాణికులు వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆ రోడ్డు నిర్మాణానికి 16.8 కోట్ల రూపాయ లు మంజూరు చేయించి పనులు చేయించారని చెప్పారు. ఎన్నికల కారణంగా పనులు సగంలోనే ఆగిపోగా తరువాత ఎమ్మెల్యే అయిన బుద్ధ ప్రసాద్ తిరిగి ఆ పనులు ప్రారంభించడానికి పది నెలలు పట్టడంలోని ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి పై అవాకులు చవాకులు పేలడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మా నాయకుడు సింహాద్రి పోరాడి చుక్కల భూముల కు విముక్తి కల్పిస్తే మీ ప్రభుత్వం మళ్ళీ చుక్క పెట్టి రైతులకు నరకం చూపిస్తున్నారని ఇవి ఏమి ఎమ్మెల్యేకు కనపడవా అని రమేష్ ప్రశ్నించారు.

**నెల రోజులకే పడిపోయిన తడికల పనులా మీ అభివృద్ధి ?**

**వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ సింహాద్రి వెంకటేశ్వరరావు.**

నియోజకవర్గంలో గడిచిన ఏడాదిలో 825 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని వైఎస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ సింహాద్రి వెంకటేశ్వరరావు అన్నారు. మోపిదేవి మండలంలో చిర్ల పాలెం వాగు దగ్గర 30 లక్షలతో తడికలు అడ్డంపెట్టి చేసిన పనులు నెల రోజులకే పడిపోవడమా మీరు చేసిన అభివృద్ధి అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి పనులు చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలే గాని మీ తప్పులు ఎత్తిచూపుతున్న మా నాయకుడు రమేష్ బాబును నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఆయన చెప్పేవని పచ్చి అబద్దాలని అంచనాలు వేసిన పనులు చేయని పనులను చేసినట్లుగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఏడాది పాలనలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలియజేయాలి అన్నారు.

**ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు : జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ.**

గతంలో డంపింగ్ యార్డ్ గురించి ఆందోళనలు ప్రెస్ప్ మీట్ లు పెట్టిన నాయకులు ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారని అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిసినా రోగాలకు, ప్రమాదాలకు కారణం అవుతున్న డంపింగ్ యార్డ్ గురించి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఎందుకు మాట్లాడరు అన్నారు.మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చొరవతో డంపింగ్ యార్డ్ తరలింపుకు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 10 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే వాటిని కూడా ఉపయోగించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని చింతలపూడి ఎద్దేవ చేశారు. తెల్లారి లేస్తే స్వచ్ఛ ఆంధ్ర హెల్త్ ఆంధ్ర అంటూ ఊ గురిదరగొట్టే మీకు డంపింగ్ యార్డ్ దుస్థితి కనబడటం లేదా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ తరలించేందుకు చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం ట్రైన్ పనులు చేసిన నెల రోజులకే పడిపోయిన తడికల ఫోటోలను నాయకులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు. పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల జయ గోపాల్. బూత్ కమిటీ జిల్లా కన్వీనర్ మద్ది వెంకట్ నారాయణ (చిన్న) యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ చింతలపూడి బాలు మండల పార్టీ ఉపాధ్యక్షులు గార్లపాటి గోపి. రైతు విభాగం నాయకుడు సామర్ల రాముడు. నాగాయలంక మండల ఎస్సీ సెల్ నాయకుడు గుంటూరు సురేష్. మాజీ ఎంపీటీసీ జంపాన మురళి. పార్టీ నాయకులు సింహాద్రి రామనాథం. అన్నపరెడ్డి పరమాత్మ. గరికపాటి వెంకటకృష్ణారావు. బండ్ రెడ్డి తేజాలతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# లాస్య మృతి బాధాకరం



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : పార్టీలకు అతీతంగా మండల కుటుంబానికి విధేయుడుగా ఉండే గాజుల మురళి కృష్ణ (భుట్టో) కుమార్తె చిన్నారి లాస్య (21) మృతి బాధాకరమని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విచారణ వ్యక్తం చేశారు. ఏఎంసి మాజీ వైస్ చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సీనియర్ నాయకులు భుట్టో కుమార్తె లాస్య శుక్రవారం అనారోగ్యంతో విజయవాడ లో మృతి చెందారు. శనివారం మధ్యాహ్నం వారి స్వగ్రామమైన గాజులవారిపాలెం తీసుకురాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. లాస్య మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. లాస్య 2019 నుండి 21 వరకు అవనిగడ్డ ఎస్ వి ఎల్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేయగా 21 22 లో డిగ్రీ చదువుతుండగా లాస్య అనారోగ్యానికి గురి అయింది వెంటనే విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా రెండు కిడ్నీలు పాడు అయిపోయినాయి అని వైద్యులు సూచించారు వెంటనే స్పందించిన తోటి విద్యార్థులు కాలేజీ యాజమాన్యం ఎనిమిది లక్షల రూపాయలు సేకరించి వైద్య ఖర్చులకి అందించారు దీనికి తోడు ప్రభుత్వం మరో 20 లక్షలు కేటాయించడంతో అప్పుడు కిడ్నీ మార్పుగా కొంతకాలానికి ఇన్ఫెక్షన్ కి గురై వైద్యం పొందుతూ మృతి చెందినది. టీడీపీ మండలం అధ్యక్షులు యాసం చిట్టిబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, గుడివాక శివరావు, ప్రజా ప్రతినిధులు మండల ప్రముఖులు తదితరులు లాస్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## చోరగుడిలో పల్లెనిద్రచేసిన ఎమ్మెల్యే



పమిడిముక్కల జులై 19 మేజర్ న్యూస్: ప్రగతి పథంలో పామర్రు- పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా పమిడిముక్కల మండలం చోరగుడి గ్రామంలో బిసి వర్గానికి చెందిన కార్యకర్త ఇంట్లో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా నిద్రించారు. పల్లెనిద్ర కార్యక్రమం అనంతరం శనివారం ఉదయం ఆయన చోరగుడి గ్రామంలోని పలువురితో సమావేశం అయ్యారు. ఉదయం పొలం పనులకు వెళుతున్న వ్యవసాయ కూలీలు, రైతులను ఆయన కలిసి నాట్లు వేస్తున్న సమయంలో తీసుకుంటున్న చర్యలు గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్త కొద్దిసేపు మాటా-మంతి కలిపారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి సాగునీరు సక్రమంగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం నెలరోజుల ముందే సాగు కోసం నీటిని విడుదల చేసిందన్నారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే ఎరువుల కొరత లేకుండా చూస్తామని, ప్రస్తుతానికి అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే కుమార్ రాజా రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సకాలంలో సాగునీరు అందించినందుకు ప్రభుత్వానికి, కుమార్ రాజాకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీరరాఘవయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



అవనిగడ్డ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అశ్వారావుపాలెంలో మాజీ సర్పంచ్ రేపల్లె వీర రాఘవయ్య భార్య రేపల్లె శేషుకుమారి ఇటీవల మృతి చెందగా, శనివారం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అశ్వారావు పాలెం గ్రామానికి వెళ్లి వీరరాఘవయ్య, వారి కుమారుడు మాజీ సర్పంచ్ రేపల్లె బసవ పున్నయ్య (వాసు)లను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈయన వెంట తదితరులు సర్పంచ్ పంద్రాజు నాగ వెంకట లంకమ్మ ప్రసాద్, రేపల్లె నాగ శ్రీనివాసరావు, ఇఖోపియా, టీడీపీ నాయకులు రేపల్లె శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు లోను కాకుండా ఉన్నతంగా ఎదగండి



పామర్రు జులై 19 మేజర్ న్యూస్ : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పామర్రు ఎస్సై వి.రాజేంద్ర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పామర్రు లోని అసిస్సి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆయన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుతం అమల్లో ఉన్న ఫోక్సో చట్టం వలన కలిగే ప్రయోజనాలు, డగ్స్ వినియోగం- వాటి వలన కలిగే నష్టాలు, సోషల్ మీడియా వినియోగించడం వలన కలిగే దుష్పరిణామాలు గూర్చి విశదీకరించారు. విద్యార్థులు మంచి వ్యక్తిత్వం కలిగిన ఉన్నత పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. చెడు ప్రభావాలకు లోను కాకుండా, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాలని, తదనుగుణంగా తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## వెంట్రప్రగడలో సుపరిపాలన - తొలి అడుగు



పెదపారుపూడి జులై 19 మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి(చంటి) ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి గత ఏడాదికాలంగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా అర్హతలు కలిగి ఉండి సంక్షేమ పథకాలు అందకుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ చౌదరితో పాటు కూచిపూడి సుబ్బయ్య, గొరిపర్తి రవికుమార్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొడ్డపాడులో రైతులకు సబ్సిడీపై ఎరువుల పంపిణీ



తోట్లవల్లూరు జులై 19 మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొడ్డపాడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ వద్ద శనివారం రైతులకు ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మూడే శివశంకరరావు మాట్లాడుతూ జులై నెలలో రైతులకు మొదటిసారిగా సాగునీరు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాకు, కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముఖ్యంగా సాగునీటితో పాటు రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ చేయవలసిన అవసరాన్ని గుర్తించి సబ్సిడీ ధరలపై ఎరువుల పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ విధంగా ఎరువులను పంపిణీ చేయడం వల్ల రైతులు నల్లబజారులో కొనుగోలు చేసి నష్టపోకుండా వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా పంపిణీ చేయడం రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఇది రైతు ప్రభుత్వం అని వచ్చిన ఎరువులను రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా సన్న, చిన్నకారు రైతులందరికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతుకు మూడు విడతల్లో 20,000 రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటరత్నం చౌదరి, మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ సీతారాంబాబు, శరణం కాశీ విశ్వేశ్వర రావు, పిఏసిఎస్ కార్యదర్శి మురళి, శీలం మధుబాబు, కొత్తపల్లి రవికిరణ్, మసిముక్కు శ్రీనివాసరావు, బీరం చిన్నబాబు, పాలడుగు వసంత కుమార్, గుర్రాల సత్యనారాయణ, కంబాల వెంకటేశ్వరరావు,కాగిత నాంచారయ్య, ధర్మారావు తిరుపతయ్య, సన్నాల ప్రసాద్, బొడ్డపాడు, చినపులిపాక గ్రామాల రైతులు, గ్రామ పంచాయతీ సభ్యులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జి.కొండూరు టీడీపీ గ్రామ అధ్యక్షునిగా పజ్జూరు విజయ్



జి.కొండూరు మేజర్ న్యూస్ : మండలం జి.కొండూరు గ్రామానికి చెందిన పజ్జూరు విజయ్ ను మైలవరం శాసనసభ్యులు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. విజయ్ కు ప్రత్యేకంగా మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పార్టీలో కష్ట కాలంలో పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని దానికి ఉదాహరణ నాకు ఈ పదవులు లభించిందని నాకు గ్రామపార్టీ అధ్యక్ష పదవి రావడానికి సహకరించిన పెద్దలు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కు, ఎంపీ కేసినేని శివనాద్ (చిన్ని)కి గ్రామంలో తన తోటి సమకాలికులైన తెలుగుదేశం పార్టీ నాయకులకు తనకు అన్ని విధాలు గా అండగా నిలిచిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు తను తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సంక్షేమ ఫలాలు అందరకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేత



జి.కొండూరు మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అనారోగ్య బాధితురాలి కుటుంబానికి శనివారం అందజేశారు. జి.కొండూరు మండలం కుంటముక్కల గ్రామానికి చెందిన లింగాల ప్రియదర్శిని అనే మహిళ బ్రెయిన్ కు సంబంధించిన వ్యాధితో బాధపడుతోంది. ఈమెకు న్యూరో సర్జరీ నిమిత్తం రూ. 1లక్ష సిఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) రూపంలో మంజూరైంది. దీనికి సంబంధించిన ఎల్.ఓ.సిని ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు శనివారం ఉదయం గొల్లపూడిలో అందజేశారు. ఆమెకు శస్త్రచికిత్స విజయవంతమై ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు. కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



జి.కొండూరు మేజర్ న్యూస్ : విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏ.ఎం.సి) చైర్మన్ గా నర్రా వాసు ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. దీన్ని పురస్కరించుకుని ఏ.ఎం.సి పాలకవర్గంతో శనివారం జరిగిన సమావేశంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్రా వాసుని అభినందించి, ఘనంగా సత్కరించారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించేందుకు ప్రతిజ్ఞ చేశారు.

శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి, వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి రైతులకు విశేషంగా సేవలందించాలన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం కూడా విడుదల చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వాసు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు తక్షణమే స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులకు అన్ని సేవలు సకాలంలో లభించే విధంగా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పి4 లబ్దిదారుల ఎంపికకు గ్రామసభ నిర్వహణ

పమిడిముక్కల జులై 19 మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హనుమంతపురం (గడ్డిపాడు) గ్రామంలో పి4 లబ్దిదారులను ఎంపిక చేసేందుకు శనివారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మండల పరిషత్ వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబురావు, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పూర్తిగా నిరుపేదలైన వారిని ఎంపిక చేసి వారికి పి4 కింద ఆదుకునేందుకు అవకాశం కల్పిస్తామని కార్యదర్శి సుబ్రహ్మణ్యం తెలిపారు. గ్రామంలో పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి అనంతరం లబ్దిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు.




## ఎమ్మెల్యే చేతులు మీదుగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయమునకు వచ్చు భక్తుల సౌకర్యార్థం దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ జల ప్రసాదం వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన జల ప్రసాదం మంచినీటి ప్లాంట్లను శనివారం బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు. ఆలయానికి చెందిన కోనేరులో అలాగే టీటీడీ కల్యాణ మండపంలో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దివి మురళీకృష్ణ సహకారంతో 32 లక్షలతో జల ప్రసాదం పేరిట ఆర్వో వాటర్ ప్లాంట్లను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో రెండు ఆర్వో ప్లాంట్లను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు.

## రక్తదానం చేద్దాం ప్రాణదాతలు అవుదాం...



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరులో లెజెండ్ సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయనున్నారు. లెజెండ్ సోషల్ సర్వీసెస్ సంస్థను స్థాపించి 22 సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ మచిలీపట్నం వారి సహకారంతో కోడూరులో 13వ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శ్రీ వెంకట రామ కృష్ణ థియేటర్ ప్రాంగణంలో(గంగానమ్మ టెంపుల్ సమీపంలో )లో ఆదివారం జరిగే రక్తదాన శిబిరంలో పాల్గొని కార్యక్రమంలో ప్రాణదాతలు అయ్యాము అనే ఆత్మ సంతృప్తి వెలకట్టలేని. కావున ఈ శిబిరంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరడమైనది.

## పేరకలపాడులో అభివృద్ధి పనులకు ఆదేశాలు



**కంచికచర్ల జులై 19 మేజర్ న్యూస్ :** పేరకలపాడు గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులపై నివేదిక తయారు చేయాలని జిల్లా అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఆదేశించారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పేరకలపాడు గ్రామానికి కృష్ణ తేజ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మన్నేసాత్విక గ్రామంలో జరగవలసిన అభివృద్ధి పనుల గురించి కమిషనర్ కు వివరించారు.వాటర్ ట్యాంక్, సైడ్ డ్రైనేజీ నిర్మాణాల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు.దీంతో కమిషనర్ కృష్ణతేజ గ్రామంలో జరగవలసిన అభివృద్ధి గురించి జిల్లా అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో రక్తదాన శిబిరం



**మొవ్వ (జులై 19) మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ ఆధ్వర్యంలో, డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మచిలీపట్నం వారి సహకారంతో కూచిపూడి లో గల రవి ప్రకాష్ సిలికానాంధ్ర వైద్యాలయంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని మండల తహసిల్దార్ కే. మస్తాన్ ప్రారంభించారు. డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొని రక్తాన్ని సేకరించారు. ఈ శివరంలో మొవ్వ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, తహసిల్దార్ కే మస్తాన్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిని ధులు బి వెంకటేశ్వర రావు, మద్దాల కామేశ్వరరావు, జే హనుమ కుమార్, బిహెచ్‌వి ఎస్ ఆర్ సాయి, తదితరులు పాల్గొన్నారు.




# విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం మానవాళికి పెనుముప్పు





**నందివాడ, మేజర్ న్యూస్:** విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రజలు ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకోవడమే కాక, పర్యావరణానికి పెనుముప్పుగా మారుతుందని గుడివాడ ఎమ్మెల్యే రాము అన్నారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా గుడివాడ పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవగాహన సమావేశాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కలెక్టర్ బాలాజీ, అధికార యంత్రాంగం ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలను విద్యార్థులు, ప్రజలకు వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాము విద్యార్థులకు అవగాహన కలిగించేలా ప్రజలు నిత్యం ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లు, అనేక రకాల ప్లాస్టిక్ వస్తువులను చూపిస్తూ వాటి వల్ల కలిగే అనర్ధాలను అంశాల వారీగా వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... స్వచ్ఛ గుడివాడ రూపకల్పనలో భాగంగా గుడివాడ డంపింగ్ యార్డ్ శుభ్రపరచేందుకు సంకల్పించామన్నారు. డంపింగ్ యార్డులో చెత్తను తొలగిస్తుంటే ఎక్కడ చూసిన ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులే కనిపిస్తున్నాయన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిద్దామని ఆయన పిలుపునిచ్చారు. మనం తినే ఆహారంలో కూడా ప్లాస్టిక్ వస్తువులను భాగస్వామ్యం చేయడం వల్ల, వాటిలో ఉండే కెమికల్స్ నేరుగా మన శరీరంలోకి వెళ్లి అనేక ఆరోగ్య సమస్యలు సృష్టిస్తాయన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలను ప్రతి ఒక్కరు గుర్తించి వ్యక్తిగత అవసరాలకు జూట్ సంచులు, స్టీల్, పింగాణి వంటి పాత్రలు, పర్యావరణహితమైన వస్తువులనే వినియోగించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ... ప్లాస్టిక్ వినియోగం వల్ల మనకే తెలియకుండా మన ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నామన్నారు. ఆహార అవసరాలకు ఆకులతో తయారు చేసిన ప్లేట్లు, సహజ సిద్ధంగా తయారైన వస్తువులనే వినియోగించాలన్నారు. ముఖ్యంగా మనం మన ఇంటి నుండి చేతి గుడ్డ సంచిని తీసుకెళ్లే పాతకాలపు అలవాటును మరల పాటించే విధంగా చిన్న మార్పు రావాలన్నారు. దీంతో ప్లాస్టిక్ వాడకం తగ్గిపోతుందన్నారు.గొప్ప సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగ స్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా ప్లాస్టిక్ నియంత్రణపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించిన కలెక్టర్ బాలాజీ ఎమ్మెల్యే రాము, అనంతరం అధికార ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం, కమిషనర్ ఎస్.మనోహర్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు, పట్టణంలోని పలు స్వచ్ఛంద, కార్మిక సంఘాల నాయకులు, ప్రజలు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం..





**పమిడిముక్కల జులై 19 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చోరగుడి, ఆలినఖిపాలెం గ్రామాలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం గత ఏడాది కాలంగా అందిస్తున్న పథకాలను గూర్చి వివరించారు. అందించిన పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఎవరైనా అర్హత ఉండి పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో చాలా వరకు నెరవేర్చామని, మిగిలిన పథకాలు కూడా ఒకటి రెండు నెలల్లో పూర్తిగా అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో పలు సిసి రోడ్లను అభివృద్ధి పరచడం జరిగిందని, మిగిలిన రోడ్లను కూడా త్వరలో సిసి రోడ్లుగా మారుస్తామని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా స్థానిక నాయకులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారం కాకపోతే నేరుగా తనను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సారగుడి నుండి అలినక్కి పాలెం పోవు రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని దాన్ని అభివృద్ధి పరచాలని ఆ గ్రామస్తులు పలువురు ఎమ్మెల్యే కుమార్ రాజాను కోరారు. దీనిపై ఆయన స్పందిస్తూ ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాగానే అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమళ్ళ పూర్ణకుమారి, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా చోరగుడి గ్రామంలోని శ్రీ వైద్య లింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి అక్కడ పార్వతి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అలాగే అలినఖిపాలెం లో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో సమావేశమై గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో మొక్కలు నాటారు.

# ఏపీపీఎస్సీ లెక్చరర్ పోస్టుల రాత పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా పరిధిలో 4 కేంద్రాలలో పరీక్ష నిర్వహణ...

### జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా పరిధిలో జరుగుతున్న ఏపీపీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షలను సమన్వయంతో పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు.శనివారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఏపీపీఎస్సీ, పోలీస్, మెడికల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో జిల్లా పరిధిలో జూలై 20వ తేదీ నుండి జూలై 23వ తేదీ వరకు జరగనున్న పలు లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షల నిర్వహణపై సమీక్షించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల కంప్యూటర్ ఆధారిత పరీక్షలను జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తోందని, మొత్తం 1,813 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వివరాలను తెలియజేస్తూ, పెనమలూరు మండలంలోని కానూరు గ్రామంలో అయాన్ డిజిటల్ జోన్, ప్రసాద్ వి పొట్లూరి సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, గంగూరులోని ధనేకుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అదేవిధంగా మచిలీపట్నంలోని డి ఎం ఎస్ ఎస్ వి హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ సెషన్ల వారీగా పరీక్షలు జరుగుతాయన్నారు.పరీక్ష రాసే అభ్యర్థులే కాకుండా ఇన్విజిలేటర్లు ఎవరూ కూడా పరీక్ష హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు వంటి ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని, వాటిని పరీక్ష కేంద్రం వెలుపలే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లో ఉంచే విధంగా చూడాలన్నారు.పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఎటువంటి జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు తెరవకుండా మూసి ఉంచాలని, అదేవిధంగా ఆయా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి 144వ సెక్షన్ అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు ప్రతిరోజు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా కేంద్రాలకు విద్యుత్ సరఫరా జరిగే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తాగునీరు వసతి కల్పించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు ఆరోగ్యరాణి, విజయలక్ష్మి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై కిషోర్, వైద్య ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్లాస్టిక్ కాలుష్యం నివారణకు నడుం బిగించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కాలుష్యం నివారణకు నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్, బ్రహ్మపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో సైకిల్ మీద పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నగరంలో బాగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3 వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన 10 సూత్రాల్లో స్వచాంధ్ర కార్యక్రమం కూడా ఉందన్నారు.ఈసారి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించుటకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. రాను రాను ప్రతి చోట ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ పేరుకుపోతుందని ముఖ్యంగా ప్లాస్టిక్ క్యారీ సంచులు ప్లాస్టిక్ కప్పులు వాడకం ఎక్కువ అవుతుందన్నారు. ఇకనైనా ప్రజలు రాబోయే మానవుల మనుగడకు పర్యావరణానికి కలిగే ముప్పును గుర్తుంచుకొని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా మనం మన ఇంటి నుండి చేతి గుడ్డ సంచిని తీసుకెళ్లే పాతకాలపు అలవాటును మరల పాటించే విధంగా చిన్న మార్పు రావాలన్నారు. దీంతో ప్లాస్టిక్ వాడకం తగ్గిపోతుందన్నారు. తద్వారా మురికి కాలువల్లో నీరు కూడా సజావుగా ప్రవహిస్తుందన్నారు. ఇకపై ప్రజలు కూడా ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ను వినియోగించరాదనే గట్టి నిర్ణయం తీసుకోవాలన్నారు. నగరంలోని పారిశుధ్య కార్మికులు మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎంతో అంకితభావంతో పరిశుభ్రం చేస్తున్నారని, వారికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందన్నారు.స్వచాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో పారిశుద్ధ కార్మికులు రోజు వస్తున్నారా లేదా, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కలిగిస్తున్నారా లేదా తదితర విషయాలపై ఆరా తీయడం జరుగుతుందని, బాగా పనిచేస్తున్న కార్మికులను సన్మానించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, మునిసిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో ఆయుష్షు పెరుగుతుంది

**కెయూ ఉపకులపతి ఆచార్య కె రాంజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మొక్కలు ఎక్కువగా పెంచుతూ వాటికి దగ్గరగా గడుపుతూ మంచి గాలి పీల్చుకోవడం ద్వారా జీవిత కాలాన్ని పెంచుకోవచ్చుని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. స్వర్ణాంధ్రా... స్వచ్ఛాంధ్రా కార్యక్రమం లో భాగంగా శనివారం ప్లాస్టిక్ వాడకం వల్ల ఒనగురుతున్న నష్టాల పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కృష్ణా విశ్వవిద్యాలయం లో చదువుతున్న విద్యార్థులు ఇంట్లో కంటే ఎక్కువ సమయం ఇక్కడే వెచ్చిస్తునందున ఒక్కో విద్యార్థి ఐదు మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దాతల సహకారం తో విశ్వవిద్యాలయ ప్రాంగణం లో పది వేల మొక్కలు నాటాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తద్వారా విశ్వవిద్యాలయ ప్రాంగణం ను గ్రీన్ క్యాంపస్‌గా మార్చే ప్రయత్నాలకు శ్రీకారం చుదుతున్నట్లు తెలిపారు. అనంతరం విశ్వవిద్యాలయ ప్రాంగణం లో మొక్కలు నాటే కార్యక్రమం ను ఉపకులపతి ఆచార్య కె రాంజీ ప్రారంభించారు. ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, ఎన్ సీ సి విద్యార్థులు, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి, ఎన్ సి సి అధికారి డా రామశేఖర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ గోపి, ఇంజనీర్ బసవేశ్వరబాబు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర

**పర్యావరణానికి ప్లాస్టిక్ హానికరమని ప్లాస్టిక్ ను తొలగించాలి**

**జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఎస్ శర్మిష్ఠ**



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఎస్ శర్మిష్ఠ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించారు. సిబ్బందికి ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు. కార్యాలయం చుట్టూ శుభ్రం చేశారు. పర్యావరణానికి ప్లాస్టిక్ హానికరమని ప్లాస్టిక్ ను తొలగించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత పని ప్రదేశాలను నిర్ధారించడానికి కార్యాలయంలో ప్లాస్టిక్ ను నిషేధించాలని జిల్లా అధికారి కఠినమైన సూచనలను జారీ చేశారు. ఉల్లంఘించాల్సిన సిబ్బందికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.



## మానసిక ఉల్లాసానికి హాస్యం దివ్య ఔషధం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో హాస్య నాటికలు మరిన్ని రావాలని ప్రపంచ రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు అన్నారు. భావ తరంగిణి ఆధ్వర్యాన స్థానిక మహతి కళావేదికలో శనివారం హాస్య లఘు నాటికల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ ఎన్నో రకాల ఒత్తిడిలకు గురవుతూ జీవితాన్ని సాగిస్తున్న నేపథ్యంలో ఇటువంటి హాస్య నాటికలు మానసిక ఆనందాన్ని ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. మానసిక ఉల్లాసానికి హాస్యం దివ్య ఔషధమని ప్రతి ఒక్కరూ జీవితంలో హాస్యాన్ని ఆస్వాదించాలని అన్నారు. ఆర్టీసీ మచిలీపట్నం డిపో మేనేజర్ టి. పెద్దిరాజు మాట్లాడుతూ మన సాహిత్యంలో హాస్యానికి ప్రత్యేక స్థానం ఉందని గతంలో వచ్చినటువంటి హాస్య నవలలు నాటికలు నాటి నుంచి నేటి వరకు నిలిచి ఉండటమే అందుకు నిదర్శనం అన్నారు. ప్రముఖ న్యాయవాది సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మునిమాణిక్యం నరసింహారావు, ముళ్ళపూడి వెంకట రమణ,జంధ్యాల వంటి ఎందరో మహనీయుల హాస్య రచనలు మన మదిలో నిలిచే ఉన్నాయన్నారు. సినీ రంగాల్లో బుల్లితెరలో తెలుగువారు పండించిన హాస్యాన్ని ఇతరులు దాటలేకపోయారని అది తెలుగువారికి గర్వకారణం అని అన్నారు. శ్రీ సరస్వతీ కళా సమితి అధ్యక్షులు సి. శేషాచార్యులు మాట్లాడుతూ హాస్యం శృతిమించితే వికటిస్తుందని హాస్యం ఎప్పుడూ సున్నితంగా ఉండాలని అప్పుడే అది నిలుస్తుందని అన్నారు. సిరి కవి డాక్టర్ చింతలపాటి మురళీకృష్ణ మాట్లాడుతూ హాస్యం ఆనందాన్ని ఆరోగ్యాన్ని ఇస్తుందని అందువల్ల కాలానుగుణంగా హాస్యం పుడుతూ ఉండాలని అన్నారు. సభలో డాక్టర్ బి. ధన్వంతరి ఆచార్య జి. రామ్ బ్రహ్మం పాల్గొన్నారు. సభానంతరం ప్రదర్శించిన హాస్య స్కిట్స్ అందరిని ఆకట్టుకున్నాయి. భవిష్య రచన దర్శకత్వంలో ప్రదర్శించిన ఈ స్కిట్స్ లో దండిబోట్ల దత్తాత్రేయ శర్మ, ఆర్.సత్యనారాయణ, ఏ.ఎస్.ఎం ప్రసాద్, రావినూతల వెంకటేశ్వరరావు, వై. శ్రీ రామ్ పి శాంతి లు అద్భుతంగా అభినయించి అందరినీ కడుపుబ్బ నవ్వించారు మహమ్మద్ బేగ్ పెళ్లికూతురుగా స్త్రీ వేషంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాం



**కంచికచర్ల జూలై 19 మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని పేరకలపాడు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రజలకి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 22న ప్రజా సంఘాల ఐక్యవేదిక



**మొవ్వ (జూలై 19) మేజర్ న్యూస్:** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కూచిపూడి లో గల కామ్రేడ్ కాంచనరావు భవనలో ప్రజాసంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం నారాయణరావు తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాసంఘాల జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ భారాలు తగ్గించాలి – స్మార్ట్ మీటర్ల బిగింపు విడుదల చేయాలి అనే అంశంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. మండల ప్రజా సంఘాలు, అన్ని రంగాల వర్తక వ్యాపారస్తులు, కార్మిక కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని నారాయణరావు తెలిపారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రాయే మన లక్ష్యం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వన్నూరు కానూరులో శనివారం కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి, పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ గ్రామ ప్రజలు, ఉద్యోగులు ఉపాధ్యాయులతో, స్వర్ణ ఆంధ్రా –స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి ప్రజలందరు కట్టుబడి ఉండాలని, చెత్తను డస్ట్ బిన్ లోనే వేయాలని,ప్లాస్టిక్ వాడకం నిషేధం చాలన్నారు. అందరూ విస్తారంగా మొక్కలను నాటాలని వాటిని పరిరక్షించాలని 'గోపు' తెలిపారు. జనసేన ఇంచార్జీ దివి మహేష్, పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, ఉన్నత పాఠశాల హెచ్ఎం, సిబ్బంది, బొమ్మిడి పెద ఏడుకొండలు, మోకా పెద వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ బోట్ల రాజేష్, జి.విజయ్ కుమార్, బుక్ కీపర్లు, ఆశ వర్కర్స్, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బ్యాంక్ ఆఫ్ బరోడా వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం బ్యాంక్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. 1908 జూలై 20న శ్రీ మహారాజా సయాజీరావ్ గైక్వాడ్ స్థాపించిన బ్యాంక్ ఆఫ్ బరోడా, భారతదేశంలోని ప్రముఖ వాణిజ్య బ్యాంకులలో ఒకటి. 63.97% వాటాతో ఇది ప్రధానంగా భారత ప్రభుత్వంకు చెందినది. బ్యాంక్ 17 దేశాల్లోని 5 ఖండాల్లో విస్తరించిన 70,000 టచ్ పాయింట్లు ద్వారా, డిజిటల్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 165 మిలియన్లకు పైగా గ్లోబల్ కస్టమర్లకు సేవలందిస్తోంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లు అన్ని బ్యాంకింగ్ ఉత్పత్తులు, సేవలను సులభంగా, అవాంతరాలు లేకుండా అందిస్తాయి. బ్యాంక్ యొక్క దృష్టి విభిన్న కస్టమర్ల ఆశయాలకు సరిపోతుంది, వారి లావాదేవీలలో నమ్మకం, భద్రతను కలిగించాలనే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఇది భారతదేశపు ప్రముఖ జాతీయీకృత బ్యాంక్, రెండవ అతిపెద్ద పబ్లిక్ సెక్టార్ బ్యాంక్. దేశవ్యాప్తంగా 8,687 శాఖలు, 11,000 ఏటీఎంలు కలిగి ఉన్న మా విస్తృత నెట్‌వర్క్‌ను మేము గర్వంగా నిర్వహిస్తున్నాము. అంతర్జాతీయంగా 17 దేశాల్లో మా ప్రాముఖ్యతతో మేము ఇండియాస్ ఇంటర్నేషనల్ బ్యాంక్" అనే బిరుదును పొందాము. మా బ్యాంక్ ఐబిఈఎక్స్ ఇండియా 2025 బిఎఫ్ఎస్ఐ టెక్నాలజీ అవార్డ్స్ వంటి పురస్కారాలను పొందింది, 2024–25 ఆర్థిక సంవత్సరానికి డిజిటల్ పేమెంట్స్ అవార్డ్స్లో పబ్లిక్ సెక్టార్ కేటగిరీలో రెండవ స్థానం సాధించింది. ఈ అవార్డులు ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్), ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా అందించబడ్డాయి. మార్చి 2025 నాటికి రూ.27.00 లక్ష కోట్లకు మించి మొత్తం వ్యాపారం, రూ.19,581 కోట్ల నికర లాభంతో, మా ఆర్థిక బలాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. ఇది మా నాణ్యతకు, దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తృత బ్యాంకింగ్ అవసరాలను మద్దతు ఇచ్చే సామర్థ్యానికి నిదర్శనం. ఈ కార్యక్రమములో చీఫ్ మేనేజర్ నాయక్ కుమార్, మేనేజర్ రాజశేఖర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం..

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామస్తులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, ప్లాస్టిక్ కాలుష్యంను నివారించాలని గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారిణి జి. సంపత్ కుమార్, గుడ్లవల్లేరు ఎంపిడిఓ, గ్రామ ప్రత్యేక అధికారి మహ్మద్ ఇమ్రాన్ లు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం డిఎల్పీఓ సంపత్ కుమార్, ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. డిప్యూటీ ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు నేతృత్వంలో జరుగుతున్న పంచాయతీ ఆవరణ పరిశుభ్రతా చర్యలను పరిశీలించి, స్వర్ణాంధ్ర-స్వఛ్ఛాంధ్ర పై, పరిసరాల పరిశుభ్రతపై పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక అవగాహనను కలుగచేసారు. అనంతరం గ్రామస్తులకు, వ్యాపారస్తులకు చేతి సంచులు పంపిణీ చేసారు. తదుపరి గ్రామంలో పారిశుధ్య నివారణా చర్యల్లో డ్రైన్ల పూడికతీత పనులను, తడిచెత్త, పొడిచెత్త సేకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారిణి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక అనర్ధాలు కలుగుతున్నాయని, షాపుల వద్దకు వెళ్లేటప్పుడు చేతి సంచులను తీసుకుని వెళ్లి సరుకులు కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహారావు పంచాయతీ సిబ్బంది దుర్గారావు, శ్రీనివాసరావు, నాగరాజు, మురాల నరేష్, కాసాని శ్రీరామ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్రలో విప్, ఎమ్మెల్యే సౌమ్య




**నందిగామ, జులై 19, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా, ప్లాస్టిక్ రహిత పట్టణ లక్ష్యంతో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ లోవరాజ్, ఇతర అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్లాస్టిక్ రహిత పట్టణాల ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి," అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు, ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు నిర్వహించిన శుభ్రతా కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు ఈ కార్యక్రమానికి మరింత బలాన్ని చేకూర్చాయి. ఈ కార్యక్రమం ద్వారా పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి జరుగుతోంది. 'స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించబడుతుందని, ప్రతి నెల ఒక నిర్దిష్ట థీమ్ తో ప్రజలలో అవగాహన కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు తెలియజేశారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌కి విప్ సౌమ్య శుభాకాంక్షలు



**నందిగామ, జులై 19, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కాకాని నగర్‌లో నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నూతనముగా నియమితులైన పిట్టల శ్రీదేవి ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిట్టల శ్రీదేవి ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తొలి ప్రాధాన్యత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎంతో చారిత్రక ప్రాధాన్యం కలిగిన కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తూ, అన్ని విధాలుగా కొండపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులతో సమావేశంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు కృష్ణప్రసాదు శనివారం పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ని సత్కరించారు. కొండపల్లిలో నాల్గవ వార్డులో 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కొండపల్లి పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు అమృత్ 2.0 పథకంలో రూ.57.12 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో ఇంటింటికీ కుళాయి ఇవ్వాలనే నాలుగున్నర దశాబ్దాల కల ఈ పథకం ద్వారా త్వరలో సాకారం కాబోతుందన్నారు." పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి". కొండపల్లిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీసీ రోడ్లను నిర్మాణంతో మౌలిక వసతులు మెరుగు పర్చుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ప్రథమ సమావేశంలో రూ.5 92 కోట్ల పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించడం శుభపరిణామన్నారు. కౌన్సిల్ పాలకవర్గం అంతా నిత్యం ప్రజల్లో మమేకమై వారి సమస్యలకు సత్వరం పరిష్కారం లభించే విధంగా సేవలందించాలన్నారు.

**విజయవంతంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు'**

సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం కూడా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పేర్కొన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనకు, ఎన్డీఏ కూటమి పాలనకు ఉన్న తేడాను ప్రజలకు అర్ధమయ్యే విధంగా తెలియజేశారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి మన కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులతో దార్శనికులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏపీ సమగ్రాభివృద్ధికి శ్రమిస్తున్నారని అన్నారు. ఎంపీ కి, ఎమ్మెల్యే కి ఘనస్వాగతం. కొండపల్లి మున్సిపాలిటీలో కౌన్సిల్ సమావేశానికి విచ్చేసిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు కి ఘనస్వాగతం లభించింది. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, అభిమానులు వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలను ఇచ్చి ఘనంగా స్వాగతించారు. కొండపల్లి మున్సిపాలిటీ ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### బండిరేవుకోడు పూడికతీత పనుల్లో

## కూలీ అవతారమెత్తిన డీసీ చైర్మన్ దిలీప్కుమార్

**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** మురుగుకాల్వల్లో పూడికతీత పనుల్లో చల్లపల్లి డీసీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు నిడమానూరి దిలీప కుమార్ స్వయంగా పాల్గొని కూలీ అవతారమెత్తారు. చల్లపల్లి పడమరవీధిలో బండిరేవుకోడులో తూముల వద్ద చెత్తాచెదారం, గుర్రపుడెక్క అడ్డుపడిపోవటంతో మురుగునీరు పారుదల జరగటంలేదుఎగువ ప్రాంతాల పొలాల నుంచీ వచ్చే మురుగునీరు బ్రహ్మం గారి దేవాలయం సమీపంలో ప్రధాన రహదారి వం తెన కింద ఉన్న తూముల్లో నుంచి వెళ్లాల్సి ఉంటుంది. గతంలో గుర్రపుడెక్కపై మందుల పిచికారీ చేశారు. రైతుల విజ్ఞప్తిపై మాడిపోయిన గుర్రపుడెక్క, తూములకు అడ్డుపడిన వ్యర్ధాల పూడికతీత కోసం జేసీబీ ఏర్పాటుచేసి పనులు చేపట్టారు. జేసీబీకి సైతం చెత్త అందకపోవటంతో పనులను పర్యవేక్షిస్తున్న దిలీప్కుమార్ స్వయంగా తానే కూలీగా మారిపోయారు. కర్ర సహాయంతో కొంతమేర చెత్తను జేసీబీకి అందేలా చేసినప్పటికీ, మురుగుకాల్వలో చెత్తబాగా పేరుకుని ఉండటంతో చొక్కావిప్పి కాలువలోకి దిగారు.

ఆ సమయంలో రైతులు, కూలీలు ఎవరూ అందుబాటులో లేకపోవటంతో పని పూర్తిచేసేందుకు మరుగుకాల్వలో దిగి చెత్తనంతా తూము దగ్గరకు చేర్చగా, జేసీబీ ఆ చెత్తను తొలగించింది. రైతుల సమస్యపై స్పందించి పనులు చేయించటంతోపాటు స్వయంగా తానే శ్రమదానం చేయటం పట్ల రైతులు సంతోషం వ్యక్తంచేస్తూ డీసీ చైర్మన్ ను అభినందించారు.

# గ్యాస్ బండలు ఉచితంగా ఇవ్వాలి



**గన్నవరం, జూలై 19, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న కార్మికులకు ఉచితంగా గ్యాస్ బండలు సరఫరా చేయాలని ఏపీ మధ్యాహ్నం భోజన పథకం వంట ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గండికోట సమ్మక్క డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో వంట ఏజెన్సీ కార్మిక సంఘం గన్నవరం మండల మహాసభ సంఘ అధ్యక్షురాలు కుమారి అధ్యక్షతన జరిగింది. సమ్మక్క మాట్లాడుతూ.. జిల్లా పరిషత్ హైస్కూళ్ళలో వంట చేయడానికి రోజుకు ఒక బండ ఖర్చు అవుతుందని, ఎలిమెంటరీ పాఠశాలల్లో ఐదు రోజులు గ్యాస్ బండ వస్తుందన్నారు. ఈ గ్యాస్ బండ్ల కయ్యే ఖర్చు వంట ఏజెన్సీ కార్మికులు భరించాల్సి వస్తుందని, ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం కూడా ఈ గ్యాస్ బండలకే ఖర్చు కు చాలడం లేదన్నారు. అందువల్ల ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ బండలు సరఫరా చేయాలన్నారు. కార్మికులకు యూనిఫాం, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ప్రమాద భీమా సదుపాయం కల్పించాలన్నారు. సంవత్సరాల తరబడి వంట చేయడం వల్ల ఆరోగ్య సమస్యలకు లోనై చనిపోతున్న పరిస్థితి ఉందన్నారు. వంట ఏజెన్సీ కార్మికులందరూ పేద కుటుంబాలకు చెందినవారు కావడంతో వారికి భీమా సదుపాయం కల్పిస్తే చేయూతగా ఉంటుందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, కూరగాయల ధరలు పరిస్థితి అదే విధంగా ఉందన్నారు. పిల్లలకు కేటాయించే బడ్జెట్ కూరగాయలకు సరిపోవడం లేదన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...నిత్యవసర వస్తువుల ధరలు వంట ఏజెన్సీలకు భారంగా మారుతుందన్నారు. జిల్లా పరిషత్ హైస్కూలలో పనిచేసే కార్మికులు, చిన్న స్కూళ్లలో పనిచేసే కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల 5వ తారీఖున వంట ఏజెన్సీలకు బిల్లులు చెల్లించాలని ఎప్పటినుంచో అడుగుతున్న అమలు కావడం లేదన్నారు. రెగ్యులర్ గా బిల్లులు చెల్లించడానికి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా కనీస వేతనం 26,000 చెల్లించాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సక్రమంగా వేతనాలు రావడం లేదని, అతి తక్కువ వేతనాలు ఇవ్వడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నెలకు 6వేల రూపాయల వేతనంతో ఒక కుటుంబం బ్రతుకుతుందా? చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వేసవికాలంలో వారితో పనులు చేయించి సగం వేతనం మాత్రమే ఇవ్వడం జరిగిందని, పెండింగ్ వేతనాలను చెల్లించాలని విన్నవించారు. మాస్కులు, బ్లౌజులు సబ్బులు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక.. :** వంట ఏజెన్సీ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలుగా జి. సుందరమ్మ, ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా లలిత కుమారి, కోశాధికారిగా సుబ్రహ్మణ్యం, మరో 10 మందితో కమిటీ ఏర్పడింది. అదేవిధంగా స్కూలు పారిశుధ్య కార్మికుల అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్. పద్మ కుమారి, కార్యదర్శిగా మల్లేశ్వరి, కోశాధికారిగా వేమూరి సుజాత, మరో ఐదుగురితో కమిటీ ఎన్నికయింది.

# నారాయణ ఈ.ఎం. స్కూల్‌లో వనమహోత్సవం, పేరంట్స్ డే







**విజయవాడ, మేజర్ న్యూస్ :** పటమట హైస్కూల్ రోడ్ లోని నారాయణ ఈ.ఎం. స్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి వనమహోత్సవం సందర్భంగా గో గ్రీన్ అని ర్యాలీ చేశారు. అనంతరం పేరంట్స్ డే కార్యక్రమం నిర్వహించగా, కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే పిల్లల్లో పర్యావరణం పట్ల అవగాహన కలిగించడం మంచి పరిణామమన్నారు.

చిన్నారులతో పాటు వారి తల్లిదం డ్రులు కూడా ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తే విద్యార్థులకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవడం కూడా నేర్చుకోవాలన్నారు కోరారు. తదుపరి పాఠశాల పరిసరాలలో ప్రాథమిక విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా చెట్లను నాటారు. మొక్కలే మానవ మనుగడకు జీవనాధారం అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ జహూర్ ఫాతేమా ఖాన్, ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజ, వైస్ ప్రిన్సిపాల్, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎముకల పటిష్టతపై శ్రద్ధ చూపాలి





**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎముకలు,కీళ్ళ పై ప్రతిఒక్కరు శ్రద్ధచూపాలని, ఆరోగ్యవంతమైన జీవన సరళి అలవర్చుకునేందుకు అందరు ముందుకు రావాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పేర్కొన్నారు. లీ ఫార్మా, లీ హెల్త్ డొమైన్, నేవీ వెల్ఫేర్ అండ్ వెల్‌నెస్ అసోసియేషన్ సంయుక్తంగా కలిసి, ఎముకలు, జాయింట్ ఆరోగ్యంపై దృష్టి సారించే విధంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం విశాఖపట్నం (వైజాగ్)లోని సిండియా ప్రాంతంలోని మూడు ప్రాంతాల్లోనేవోసేనా బాగ్, డాల్ఫిన్ హిల్స్, నావల్ పార్క్‌లలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా మహిళల్లో మస్క్యులోస్కెలిటల్ (అస్థి, కండరాల) ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, నివారణాత్మక ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించారు. శిబిరంలో భాగంగా పాల్గొన్న మహిళలకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి శరీర కొలతలు: ఎత్తు, బరువు, నడుము- చుట్టు కొలత నిష్పత్తి, వైటల్స్ చెక్: రక్తపోటు, ర్యాండమ్ బ్లడ్ షుగర్, హిమోగ్లోబిన్ స్థాయి, హ్యాండ్ గ్రిప్ పరీక్ష, శరీర నిర్మాణ విశ్లేషణ, ఎముకల ఖనిజ సాంద్రత పరీక్ష, పరీక్షల అనంతరం, అర్హత కలిగిన వైద్యులు, పోషణ నిపుణులు రిపోర్టులను సమీక్షించి, వ్యక్తిగత ఆరోగ్య సలహాలు, సూచనలు, జీవనశైలి మార్గదర్శకాలను అందించారు. ఈ ఆరోగ్య శిబిరంలో 500 వరకు మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం, ఇది సామాజిక ఆరోగ్య చైతన్యం పట్ల మంచి స్పందనను ప్రతిబింబిస్తుంది ఈ కార్యక్రమం లో లీ ఫార్మా డైరెక్టర్ అళ్ల లీలారాణి, ప్రెసిడెంట్ ఎన్ డబ్ల్యూడబ్ల్యూఏ ఈఆర్ సంధ్యా రావు పెంధార్కర్, సఖి గ్రూప్ కోఆర్డినేటర్ శాంతి రాజు, చేత్నా ఢాకా, యాక్టివిటీ కోఆర్డినేటర్, అస్రా రిజ్వీ, యాక్టివిటీ కోఆర్డినేటర్.జయ కోర్డినేటర్ సరోజినీ,డాక్టర్ పి. రావు బాబు, న్యూట్రిస్టానిస్ట్, లీ ఫార్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలలో బీసీల వాటా ఖచ్చితంగా తేల్చాలి..



**విజయవాడ మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కులగణన,జనగణన చేపట్టాలని,జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్ అన్నారు. ఈనెల 23వ తేదీన ఢిల్లీలో బీసీ ముఖ్య నేతలు అందరితో సమావేశం ఏర్పాటు చేశామని, 24వ తేదీన ఢిల్లీలోనే తమ నిరసన వ్యక్తం చేస్తామని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమాలలో బీసీ ఎంపీలతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన బీసీ నేతలు పాల్గొంటారని చెప్పారు.. రాబోయే ఎన్నికలలో కచ్చితంగా బీసీల వాటా తేల్చాలనే ముఖ్య లక్ష్యంతో కదం తొక్కుతున్నామని ఆయన పేర్కొన్నారు.. విజయవాడ గాంధీ నగర్ లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోను దుర్గా నరేష్ మాట్లాడరు...ఈనెల 23,24 తేదీలలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఢిల్లీలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.. బీసీ కులగణన, బీసీలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు, రాబోయే ఎన్నికలలో బీసీల వాటా తేల్చాలనే ప్రధాన లక్ష్యాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.. అక్కడ జరిగే సమావేశం అనంతరం తీసుకున్న నిర్ణయాలను ప్రధాని మోడీ, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు.. గతంలో తాము చేసిన ఉద్యమాల వలనే బీసీ బిల్లు చట్ట రూపం దాల్చే విధముగా ముందుకు వెళ్తుందన్నారు.. అదేవిధంగా బీసీలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.. బీసీలను ఎదగనివ్వకుండా టార్గెట్ చేసి దాడులు చేయటం ఏమిటని ప్రశ్నించారు.. అధికారంలోకి వస్తే బీసీలకు అండగా ఉంటామని హామీ ఇచ్చి అధికారం చేపట్టగానే వారిని నిర్లక్ష్యం చేస్తున్నారు అని చెప్పారు.. బీసీలను అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.. సినిమాలలో హీరోగా చేయటం వేరు రాజకీయాలు వేరు అని ఆయన అన్నారు..కేంద్రం ఇచ్చిన స్క్రిప్టులు ఇక్కడ చదవటం ఏమిటని ప్రశ్నించారు..ఒక భాషను బలవంతంగా రుద్దటం కరక్ట్ కాదన్నారు.. బీసీల భవిష్యత్ బాగుండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బోను నరేష్ విజ్ఞప్తి చేశారు.. కక్షపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి ఆహ్లాదకర రాజకీయాలు ప్రారంభించాలని కోరారు.. అగ్రకులాలపై ఏనాడు దాడులు జరగలేదు అని బీసీల పైన మాత్రమే ఎందుకు దాడులు జరుగుతున్నాయని ప్రశ్నించారు... బీసీ లు ఎదగటం ఇష్టం లేని వారే తమను అణగదిక్కుతున్నారని నరేష్ మండిపడ్డారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భీమవరపు హేమ మాట్లాడుతూ సమాజం ముందుకు వెళ్లేదే బీసీలకు అని గుర్తుంచుకోవాలన్నారు.. ఎన్నికల సమయంలో తమను వాడుకొని అనంతరం వదిలేస్తున్నారని గుర్తు చేశారు.. అగ్రకులాలు మాత్రమే ఉద్యోగాలు పదవుల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు.. 20% ఉన్న అగ్రకులాలు మాత్రం 80 శాతం పదవుల్లో ఉన్నారని,, 80 శాతం ఉన్న ప్రజల్లో 20% పదవుల్లో మాత్రమే ఉన్నారన్నారు. ఈ సమావేశం అనంతరం చలో ఢిల్లీ పోస్టర్ ను విడుదల చేశారు.. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం స్టేట్ యూత్ కన్వీనర్ రంగు విక్రమ్,, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పోతిన వరప్రకాష్,, పిల్లా దినేష్,, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేద వృద్ధురాలిని దత్తత తీసుకున్న పారిశుధ్య కార్మికురాలు హేమలత



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** సంపన్నులు నిరుపేదలకు చేయూతనివ్వాలనే ఆశయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పథకంలో మార్గదర్శకురాలిగా భాగస్వామ్యం కావటానికి పారిశుధ్య కార్మికురాలు ముం దుకువచ్చింది. చల్లపల్లి మండలం పురిటిగడ్డ ప్రాథమిక పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న పల్లికొండ హేమలత పి4 యాప్లో మార్గదర్శకురాలిగా తన పేరును నమోదు చేసుకుని పురిటిగడ్డ దళితవాడకు చెందిన చర్ల కనికరం అనే వృద్ధురాలిని దత్తత తీసుకుంది. తన పేరును నమోదు చేసుకున్న రోజే హేమలత సదరు వృద్ధురాలి ఇంటికి వెళ్లి ఆమెకు నిత్యావసర సరుకులను అందచేసింది. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్బాబు చేతుల మీదుగా వృద్ధురాలికి సరుకులను అందించగా, హేమలత సేవాభావాన్ని సురేష్ బాబు అభినందించారు. సాటివారికి సాయం చేయటానికి ధనవంతులే అవసరం లేదని సేవచేయాలనే సంకల్పం ఉంటే తోటివారికి సాయం అందించవచ్చని హేమలత తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన పి4 కార్యక్రమం పేదల అభ్యున్నతికి ఉపయోగపడుతుందని సంతోషం వెలిబుచ్చారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర పరీక్షా శిబిరం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ఉచిత నేత్ర పరీక్షా శిబిరం జరిగింది. లయన్స్ క్లబ్ సభ్యులు కంఠంనేని సుధాకరరావు పుట్టినరోజు సందర్భంగా కుమార్తె దీప్తిశ్రీ, కుమారుడు దిలీప్, మనుమడు రాగవ్ల ఆర్థికసహకారంతో శిబిరం ఏర్పాటుచేశారు. డాక్టర్ వెం కట్రావ్ 30మందిని పరీక్షించి 8 మం దిని ఐఓఎల్ ఆపరేషన్లకు ఎంపికచేసి గూడూరు సాయినేత్ర వైద్యాలయానికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముమ్మనేని నాని, వరదా హరిగోపాల్, నర్రా సాలు బాబు, జడ్సీ మోపిదేవి వెంకటేశ్వరరావు, ఏఎన్ఆర్ కె.ప్రసాద్, కస్తూరి ప్రసాద్, ఎంవి.కృష్ణారావు, వేమూరి మురళీకృష్ణ, జలంధర్, అర్జా శ్రీనివాస్ పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షించారు.

## చల్లపల్లిలో కనపర్తి పుట్టినరోజు వేడుకలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు, టీడీపీ రాష్ట్ర నాయకులు కనపర్తి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు శనివారం చల్లపల్లి మండల టీడీపీ ఆధ్వర్యంలో స్థానిక ఏటీఎం సెంటరులో జరిగాయి. మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృ ష్ణకుమారి, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న, టీడీపీ నేతలు షేక్ నబీఘోరి, మోర్ల ప్రసాద్, కోట సత్యనారాయణ, మోర్ల శివ, షేక్ సిలార్, కోట పద్మావతి, పఠాన్ జిలాని, మేడికొండ రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు కేక్ కట్చేశారు.

## శ్రీసాయి విద్యానికేతన్ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ర్యాలీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వాడకం వద్దు - చేతి సంచులే ముద్దు అంటూ గుడ్లవల్లేరు శ్రీసాయి విద్యా నికేతన్ చిన్నారులు చేసిన ర్యాలీ, ప్రదర్శన గ్రామస్తులను ఆకట్టుకుంది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మూడవ శనివారం శ్రీసాయి విద్యానికేతన్ కరస్పాండెంట్ సింగంశెట్టి ఆదినారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లాస్టిక్ వాడకం నిషేధిద్దాం - ప్లాస్టిక్ కాలుష్యం నివారిద్దాం అనే ప్లకార్డులతో గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో మేము "నార సంచులనే స్కూల్ బ్యాగులుగా, త్రాగునీటికి ప్లాస్టిక్ బాటిల్ బదులుగా స్టీల్ బాటిల్స్ వాడుతున్నాం" పెద్దలారా మీరుకూడా ప్రతి ఇంటిలో ప్లాస్టిక్ ను అరికట్టండి అంటూ విద్యార్థులు ప్రత్యేక ప్రదర్శన చేసారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు రహీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గద్దె క్రాంతి

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** 19వ డివిజన్ పకీరుగూడెం గ్రీన్ ల్యాండ్స్ ఏరియాలో శనివారం ఉదయం డివిజన్ అధ్యక్షులు భాగం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం పేద ముస్లిం మహిళా ఎస్.కె నజీమాకు స్వయం ఉపాధి కోసం సొంత నిధులతో రూ.20 వేలు విలువ చేసే సరుకులు అందజేసి బడ్డీ కొట్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్మోహన్రెడ్డికి ఐదేళ్లు పట్టిందని, చంద్రబాబు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారని అన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితబస్సు సౌకర్యం కల్పించబోతున్నామని, ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భాగం సాయి ప్రసాద్, షేక్ కలామ్, పిడతల కోటేశ్వరావు, చిన్ని బాబు, కంచర్ల శ్రీనివాసరావు, పేరు పోగు రవి, గఫారి, శ్యామ్, అఫ్జల్, కొల్లికొండ నాని, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్వచ్ఛత లీగ్‌లో విజయవాడ రావడం గర్వకారణం

## మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారాన్ని భారత దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా విజయవాడ నగర పాలక సంస్థ అందుకోవడం గర్వకారణం అని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో పురస్కారం అందుకున్న శుభ సందర్భంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 లక్షల జనాభా ఎక్కువగా ఉన్న జాబితాలో విజయవాడ నగరపాలక సంస్థ, ఇండోర్, సూరత్, నవీ ముంబై తర్వాత చేరుకోవటం ఇదే మొదటి సారి అని, విజయవాడకు మరో పురస్కారం గార్బేజ్ ఫ్రీ సిటీ కేటగిరీలో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందని, 2021 తర్వాత మళ్లీ 2024లో భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోవటం ఇది రెండవసారి అని, ఇప్పటివరకు విజయవాడ నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షన్ ఉత్తమ స్థానాలలోనే నిలుస్తున్నందున సూపర్ స్వచ్ఛత లీగ్ పురస్కారం దక్కిందని. దీనికి ముఖ్యకారమైన ప్రజలు, పారిశుధ్య కార్మికులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. సూపర్ స్వచ్ఛత లీగ్ లో స్థానం దక్కించుకోవాలి అంటే గత మూడు సంవత్సరాలలో కనీసం ఒక్కసారైనా ప్రథమ మూడు స్థానాలలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు గెలిచి ఉండాలని, 2024 సంవత్సరం వరకు మొదటి 20 స్థానాలలో నగరం ఉండాలని, విజయవాడ నగరపాలక సంస్థకు సూపర్ స్వచ్ఛత లీగ్ లో అత్యుత్తమ స్థానాలలో ఉన్న ఇండోర్, సూరత్, నవీ ముంబై



తో పాటు స్థానం దక్కించుకుందని అన్నారు. విజయవాడ నగరానికి వాటర్ ప్లస్ సర్టిఫికేషన్ ఉందని, స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా గారబేజ్ ఫ్రీ సిటీ లో సెవెన్ స్టార్ రేటింగ్ వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా మాట్లాడుతూ విజయవాడ నగరానికి ఉత్తమ పురస్కారం రావటానికి ముఖ్య కారకులైన పారిశుధ్య కార్మికులు బాలయ్య ఎనలేని కృషి అని అన్నారు, తమతోటి కార్పొరేటర్లకు కూడా శుభాకాంక్షలు తెలుపుతూ వారి నిరంతర కృషి సూపర్ స్వచ్ఛతా లీగ్ పురస్కారానికి నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ అవుతూ శైలజ రెడ్డి మాట్లాడుతూ అందరికంటే పొద్దున్నే లేచి పారిశుద్ధ్య నిర్వహణ లో నిమగ్నమైన ప్రతి ఒక్క పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి కార్పొరేటర్లకు విజయవాడ నగరంలో ఉంటున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఈ పురస్కారానికి మనకు తగ్గింది అంటే అది కేవలం అందరి సమిష్టి కృషి అని, ఒకవైపు అధికారులు, కార్పొరేటర్లు, మరోవైపు సిబ్బంది వీరందరి సమష్ట కృషి వల్లే ఇది సాధ్యమైంది అన్నారు.

# ఘనంగా కనపర్తి జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు ఆ పార్టీ నేతలు వైభవముగా నిర్వహించారు శనివారం కనపర్తి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఎంసీ. చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి కి కనపర్తికి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి నిబద్ధత కలిగిన వ్యక్తి, పసుపు సైనికుడు, తెలుగుదేశం పార్టీలో ఏ పదవి ఇచ్చిన ఆ పదవికి వన్నె తెచ్చే వ్యక్తి, కనపర్తి శ్రీనివాస రావు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శిగా, అనేక నియోజకవర్గాల పరిశీలకులుగా వెళ్లి, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసి, ఆయా నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీని, భారీ విజయ పదములో నడిపించిన వ్యక్తి కనపర్తి శ్రీనివాసరావు అన్నారు 2024 వ సంవత్సరం ఎన్నికల విజయం అనంతరము, కనపర్తి శ్రీనివాసరావునీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్, నియమించడంతో అప్పటినుండి అవనిగడ్డ నియోజకవర్గం లో అహర్నిశలు పార్టీ కార్యకర్తలు నాయకుల కోసం పనిచేస్తూ, ఏ సమస్య ఉన్న తనదైన శైలిలో ఆ సమస్యను పరిష్కరించుకుంటూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నేనుంటానని అండగా ఉంటూ, అవనిగడ్డ నియోజకవర్గంలో పార్టీని నడిపిస్తున్న వ్యక్తి కనపర్తి శ్రీనివాసరావు.. అలాంటి గట్స్ ఉన్న నాయకుడిని అవనిగడ్డ నియోజకవర్గం పరిశీలకులుగా వేసినందుకు ముందుగా ముఖ్యమంత్రి వారికి, నారా లోకేష్ కి, కృతజ్ఞతలు తెలియజేసు కుంటూ, అవనిగడ్డ నియోజకవర్గంలో కనపర్తి శ్రీనివాసరావు 57వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాస రావు, కర్ర సుధాకర్, పర్చూరు దుర్గాప్రసాద్, బండే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, మండలి రామ్మోహన్రావు, షేక్ బాబావాలి, మేడికొండ విజయ్, లుక్కా పిచ్చయ్య, బచ్చు రమణ, బచ్చు హనుమాన్, దాసినేని శ్రీనివాసరావు, పాల్గొని ఘనంగా పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు.

### కోడూరులో ఘనంగా కనపర్తి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు అభిమానులు భార్య కేకును కట్ చేసి స్వీట్స్ పంచి పెట్టి బాలసంచ కాల్చి శ్ర కనపర్తి శ్రీనివాసరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## నగరంలో తొలి టెక్నో స్పోర్ట్ స్టోర్ ప్రారంభం



**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాక్టివ్ వేర్ బ్రాండ్లను కస్టమర్లకు మరింత చేరువ చేసేందుకు టెక్నో స్పోర్ట్ ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఎక్స్ క్లూజివ్ బ్రాండ్ ఔట్ లెట్ విజయ వాడలో ప్రారంభమైంది. విజయవాడ నగరంలోని మొగల్రాజపురంలో 1,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ఔట్ లెట్ ను శని వారం పలువురు ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టెక్నో స్పోర్ట్ సీనియర్ మేనేజర్ విఎం మెర్చంటేజర్ మోనిక, వీఎం మర్చంటేజర్ డేటా అనలిస్ట్ జ్యోతి మాట్లాడుతూ విజయవాడ క్రీడారంగ స్ఫూర్తికి గుండె వంటిదని, ఇటువంటి నగరంలో క్రీడాకారులు, ఫిట్‌నెస్ యాక్టివిటీస్ చేసే వారికి అవసరమైన బ్రాండెడ్ దుస్తులు, ఉపకరణాలు తమ ఔట్ లెట్‌లో అం దుబాటులో ఉన్నాయని చెప్పారు. అత్యుత్తమ ఇన్ క్లాస్, మేడ్ ఇన్ ఇండియా దుస్తులు అందుబాటులోకి తెచ్చామని, విజయవాడ, పరిసరాల వారిని ఇవి ఎంతగానో ఆకర్షిస్తాయని, ఉపకరిస్తాయని తెలిపారు. టెక్ స్పోర్ట్ ప్రారంభం సందర్భంగా దాదాపు విజయవాడ రన్నర్స్ సొసైటీ, అమరావతి సైకిల్ క్లబ్, క్యాపిటల్ సైకిల్ క్లబ్ నిర్వహించిన 5కే రన్ మారథాన్, సైక్లింగ్ ఈవెంట్ ఉత్సాహభరితంగా సాగాయని వివరించారు. ఈ కార్యక్రమంలో 250 మం ది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక స్పోర్ట్స్ ఈవెంట్లకు నాణ్య మైన టీ షర్టులను లోగోలతో సరఫరా చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఇది దేశంలో 14వ ఔట్ లెట్ అని, ఈ ఏడాది చివరికి 50 ఔట్ లెట్లు ప్రారం భించాలని టెక్ స్పోర్ట్ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు.

## షైనింగ్ టీచర్‌గా మంత్రి లోకేష్ నుండి ప్రశంసలు అందుకున్న హెచ్ఎం దుర్గాభవాని



**పమిడిముక్కల జులై 19 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యలమంచిలి దుర్గాభవాని షైనింగ్ టీచరుగా ఎంపికయ్యారు. గత ఏడాది జిల్లాలోని పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసిన ఆమె 54 మంది విద్యార్థులకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 540 పైగా మార్కులు రావడంతో విద్యాశాఖ ప్రత్యేకంగా ఈమెను షైనింగ్ టీచర్‌గా ఎంపిక చేసింది. షైనింగ్ టీచర్‌గా ఎంపికైన దుర్గాభవానిని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అమరావతికి పిలిపించి తన ఛాంబర్‌లో ఆమెతో సమావేశమయ్యారు. విద్యార్థులకు అత్యధిక మార్కులు వచ్చేందుకు ఆమె పాఠశాలలో చేపట్టిన చర్యలు, ఉపాధ్యాయులతో కలిసి ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా ఆయన అడిగి తెలుసుకుని అభినందించారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు చేపడుతున్న చర్యలలో తీసుకోవలసిన అంశాల గూర్చి కూడా ఈ సందర్భంగా లోకేష్ ఆమెతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. దుర్గాభవానిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను లోకేష్ అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఐ.పద్మరాణి, శ్రీనివాస్ షైనింగ్ టీచర్‌గా ఎంపికైన దుర్గాభవానిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999